# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
శనివారం | 3 ఆగస్టు 2024 | పేజీలు 8


## సాగర్ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద..
# ఎడమకాల్వకు నీటి విడుదల

హైదరాబాద్ పెన్ పవర్:నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో సాగర్ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ నాగార్జున సాగర్ జలాశయాన్ని చేరుతోంది. సాగర్ ప్రాజెక్టుకు ప్రస్తుతం 3 లక్షల 34వేల 462 క్యూసెక్కుల -మిగతా 2లో





- దుండిగల్ మండలం బహదూర్‌పల్లిలోని టెక్ మహీంద్రాలో వార్షికోత్సవ వేడుకలు..
- 2014లో మహీంద్రా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రారంభమై దక్షిణాదిలో ప్రధాన క్యాంపస్..
- యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఆనంద్ మహీంద్ర,
- గెస్ట్ ఆఫ్ హానర్‌గా శోభన కామినేని పాల్గొన్నారు..
- మహీంద్రా విశ్వవిద్యాలయంలో ప్రసంగించడం తనకు గొప్ప అవకాశం: మంత్రి దామోదర..



## టెక్ మహీంద్రా యూనివర్సిటీలో...
# మూడవ వార్షిక స్నాతకోత్సవం...
### ముఖ్య అతిథిగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 2:** మానవ విలువలతో కూడిన విద్య సమాజంలో వ్యక్తి ఉన్నతికి తోర్పడుతుందని తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిమ్మ కొనియాడారు.. మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి గ్రామంలోని టెక్ మహీంద్రా యూనివర్సిటీలో మూడవ వార్షిక స్నాతకోత్సవం వేడుకలకు మంత్రి దామోదర్ రాజనర్సిమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం మంత్రి మాట్లాడుతూ 2014లో మహీంద్రా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌గా ప్రారంభమైనప్పటి నుండి దక్షిణ భారతదేశం లోనే ఒక ప్రధాన క్యాంపస్‌గా స్థిరపడిన ఇన్‌స్టిట్యూట్ అంటూ కొనియాడారు.. -2లో



## ప్రాణం తీసిన ప్యాంట్..!
# తండ్రితో వాగ్వాదం..! విద్యార్థి ఆత్మహత్య..!
### దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలో.. ఇంటర్ 1 ఇయర్ విద్యార్థి సూసైడ్..

- డ్రెస్ నచ్చలేదన్న కొడుకు.. మరోడ్రెస్ వేసుకోమని తండ్రి మందలింపు..
- రూమ్ మేట్స్‌తో ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థి.. అందరూ నిద్రించాక అర్ధరాత్రి ఆత్మహత్య..?
- ఇదంతా కళాశాల యాజమాన్యం పోలీసులకు ఇచ్చిన వివరణ..!
- ప్రాణాలు కాపాడేందుకే ఆసుపత్రికి తరలించారా.? లేక మృతదేహాన్ని తరలించారా..?
- ఉరేసుకున్న వ్యక్తి ఎంత సమయం ప్రాణాలతో ఉండే అవకాశం ఉంది..?
- ఆసుపత్రికి తరలించాకే పోలీసులకు, పేరెంట్స్‌కు సమాచారం ఇవ్వడంలో ఆంతర్యం..
- నిర్మాణంలో ఉన్న కళాశాలకు పేరులేదు,అసంపూర్తి భవనంలో తరగతులు,రిస్కులో 440 విద్యార్థులు..
- దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం..?



-3&4 లో

### తెలంగాణలో సర్పంచ్‌లు ఏం తప్పు చేశారు...
# సేవ చేయడమే వారి తప్పా?

- పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ సచివాలయ ముట్టడికి జేసీసీ పిలుపు
- ఎక్కడికి అక్కడ సర్పంచ్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు
- రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని హరీశ్ రావు ఆగ్రహం

-2 లో



# టెక్ మహీంద్రా యూనివర్సిటీలో.. మూడవ వార్షిక స్నాతకోత్సవం..







## ప్రపంచంతో పోటీ పడడానికి భయపడాల్సిన అవసరం లేదు..

అన్ని రంగాలలో సైన్స్ ద్వారా విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వేగంగా మారుతున్న ప్రపంచానికి అనువైన అతి చురుకైన జీవన విలువలను దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు, పట్టభద్రులు అందరూ అత్యంత ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ప్రపంచంతో పోటీ పడడానికి మీరు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.. మీ శక్తి సామర్థ్యం, నైపుణ్యం ఇందుకు ఉపయోగ పడతాయని గుర్తుంచుకోవాలి.. మార్టిన్ లూథర్ కింగ్ ప్రకారం, "మీరు ఎగరలేకపోతే పరుగెత్తండి, మీరు పరుగెత్తలేకపోతే నడవండి, మీరు నడవలేకపోతే పాకండి, కానీ ఎటువంటి పరిస్థితుల్లోనూ మీ ప్రయత్నాలు ఆపకుండా ముందుకు సాగండి, అంటూ విద్యార్థులకు అవగాహనా కలిగించారు, మానవ విలువలతో కూడిన విద్య ఆవశ్యకతను తెలియజేసారు. గ్రాడ్యుయేట్ చేసిన విద్యార్థులందరికీ మెడల్స్, ప్రశంసాపత్రం

అందజేసారు.. ప్రతిఒక్కరికీ అభినందనలు తెలుపుతూ మీ కళలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకుడు ఆనంద్ మహేంద్ర, గెస్ట్ అఫ్ హానర్‌గా శోభన కామినేని మరియు యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..




- మొదటి పేజి తరువాయి

మహీంద్రా విశ్వవిద్యాలయంలో తను ప్రసంగించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు..ఈ రోజు మీ అందరికి సంతోషకరమైన రోజు. మీరు సాధించిన ఈ విజ్ఞానం, నైపుణ్యాలతో సాధించిన డిగ్రీ రేపటి మీ భవిష్యత్తుకు పునాది అంటూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు..

## అరచేతిలో ప్రపంచ స్థితిగతులు.. వ్యాపార లావాదేవీలు..

21వ శతాబ్దంలో ప్రపంచం వేగంగా మారుతున్న సందర్భంగా అవకాశాలను అందిపుచ్చుకోవడంలో అనేక సవాళ్ళను ఎదురుకోవలసి వస్తుందని దానికి తగ్గ నైపుణ్యం, సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా, పారిశ్రామిక యుగం సమాచార యుగానికి దారితీసింది.. ఆ మార్పు ప్రపంచాన్ని అన్ని రకాల సరిహద్దుల్ని అనుసంధానించిందని, విజ్ఞానం మరియు సమాచారం అనేది జాతీయ సరిహద్దులను దాటి అంతర్జాతీయ సరిహద్దులకు చేరుతుందని మంత్రి అన్నారు..అరచేతుల్లోనే ప్రపంచ స్థితిగతులను వ్యాపా లావాదేవీలను

ప్రపంచ నలుమూలల సమాచారం అంతర్జాలం వలన వీక్షించగలుగు తున్నామని పేర్కొన్నారు.. డేటా సైన్స్ పరిశోధన సాధనంగా కీలక పాత్ర పోషిస్తోంది. ఉదాహరణకు, ఖగోళ శాస్త్రంలో, ఇది కొత్త నక్షత్రాలు మరియు గెలాక్సీలను గుర్తించడంలో సహాయపడుతుంది.

## సాగర్ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద..
## ఎడమకాల్వకు నీటి విడుదల

- మొదటి పేజి తరువాయి

వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 548.80 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 312.5050 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 207.1416 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టునుంచి 30వేల 712 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు అధికారులు. మరోవైపు ఇవాళ శుక్రవారం ఆగస్టు 2,2024 సాయంత్రం సాగర ఎడమ కాల్వకు తెలంగాణ మంత్రులు నీటిని విడుదల చేశారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు.. తాగు, సాగు అవసరాలకు నీటిని విడుదల నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, బత్తుల లక్ష్మా రెడ్డి ఉన్నారు. 500 క్యూసెక్కుల చొప్పున పెంచుకుంటూ 11 రోజుల పాటు నీటి విడుదల చేయనున్నారు.

# తెలంగాణలో సర్పంచ్‌లు ఏం తప్పు చేశారు... సేవ చేయడమే వారి తప్పా?

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో సర్పంచ్‌లు ఏం తప్పు చేశారు? ప్రజలకు సేవ చేయడమే తప్పా? వడ్డీలకు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు... అలాంటి వారిని ఇప్పుడు అరెస్ట్ చేయడం దారుణమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలంటూ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జేఏసీ సెక్రటరియేట్ ముట్టడికి పిలుపునిచ్చింది. అయితే వారిని పోలీసులు ఎక్కడికి అక్కడ అరెస్ట్ చేశారు. తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో అరెస్టైన సర్పంచ్‌లను పరామర్శించిన హరీశ్ రావు ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలైనా ఎనిమిది పైసలు కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదన్నారు. కేంద్రం ఇచ్చిన రూ.500 కోట్లు కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించిందని ధ్వజమెత్తారు.

జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్రపోతోందన్నారు.

తమ ప్రభుత్వంలో ప్రతి నెలా రూ.275 కోట్లు ఇచ్చామన్నారు. ఇప్పుడు పల్లె ప్రగతి డబ్బులు ఇవ్వటం లేదన్నారు. పెండింగ్ నిధుల కోసం సర్పంచ్‌లు ప్రశ్నిస్తే అన్యాయంగా అరెస్ట్ చేశారన్నారు.



మృతుడు విద్యార్థి నిఖిల్ ఫైల్ ఫోటో..



దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ ఎంపిసి కళాశాల..
నిర్మాణ దశలో, అనుమతుల్లేని బ్రాంచి..

## ప్రాణం తీసిన ప్యాంట్..! తండ్రితో వాగ్వాదం..!

# విద్యార్థి ఆత్మహత్య..!

### దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలలో.. ఇంటర్ 1 ఇయర్ విద్యార్థి సూసైడ్..

- డ్రెస్ నచ్చలేదన్న కొడుకు.. మరోడ్రెస్ వేసుకోమని తండ్రి మందలింపు..
- రూమ్ మేట్స్‌తో ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థి.. అందరూ నిద్రించాక అర్ధరాత్రి ఆత్మహత్య..?
- ఇదంతా కళాశాల యాజమాన్యం పోలీసులకు ఇచ్చిన వివరణ..!
- ప్రాణాలు కాపాడేందుకే ఆసుపత్రికి తరలించారా.? లేక మృతదేహాన్ని తరలించారా..?
- ఉరేసుకున్న వ్యక్తి ఎంత సమయం ప్రాణాలతో ఉండే అవకాశం ఉంది..?
- ఆసుపత్రికి తరలించాకే పోలీసులకు, పేరెంట్స్‌కు సమాచారం ఇవ్వడంలో ఆంతర్యం..
- నిర్మాణంలో ఉన్న కళాశాలకు పేరులేదు,అసంపూర్తి భవనంలో తరగతులు,రిస్కులో 440 విద్యార్థులు..
- దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం..?

-4లో

కార్పోరేట్ కళాశాలల్లో విద్యార్థుల చావులు ప్రశ్నార్థకంగా తయారయ్యాయి.. కళాశాల యాజమాన్యం చెప్పే సాకులకు, విద్యార్థుల మరణాలకు పొంతన లేకుండా పోతోంది.. కళాశాల నిర్వహణకు అనుమతులు తీసుకున్నా..! తీసుకోక పోయినా..! అడిగే వారు ఉండకపోవడం ఒక వంతైతే..! కాసుల కక్కుర్తితో, రెసిడెన్షియల్ కాలేజి నిర్వహణకు..! కనీస నిబంధనలు కూడా పాటించక పోవడం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా చెప్పవచ్చు.. రెసిడెన్షియల్ కళాశాల నిర్వహణకు యాజమాన్యం అత్యంత శ్రద్ధ వహించాలి.. గార్డెన్‌లు, నైట్ వాచ్‌మెన్ విద్యార్థులపై కన్నేయాలి..! దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాల విద్యార్థి సూసైడ్ నమ్మశక్యం లేదనిపిస్తోంది..! ఉరేసుకున్న ఎవరైనా కొద్దిసేపట్లోనే ప్రాణాలు కోల్పోతారు.. అయితే కళాశాల నిర్వాహకులు కాపాడటానికి ఆసుపత్రికి తరలించామని, చెప్పడం.. ఆసుపత్రికి వెళ్ళేవరకు విద్యార్థి సూసైడ్ విషయం, అటు తల్లిదండ్రులకు, ఇటు పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 2:




కళాశాలలో నిఖిల్ గది..

### తండ్రి మందలింపుతోనే..! నిఖిల్ సూసైడ్ చేసుకున్నాడా..?

దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాల యాజమాన్యం, దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం (ఆగష్టు 1న) సాయంత్రం 5 గంటలకు కళాశాల ఉద్యోగుల నుండి ఫోన్ అడిగి తీసుకున్న నిఖిల్ తండ్రికి వీడియో కాల్ చేసి మాట్లాడాడని, కొత్త దుస్తుల్లో ప్యాంటు నచ్చలేదని ఫోన్‌లో తెలియజేయగా.. వెంటనే కావాలంటే ఎలా నిఖిల్..! ప్రస్తుతం ఏదో ఒక డ్రెస్ వేసుకోమని తండ్రి వెంకటేష్, నిఖిల్‌ను మందలించినట్లు, విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు.. తోటి రూమ్‌మేట్స్‌తో విషయాన్ని చెప్పి బాధపడి, అదేరోజు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో..! విద్యార్థి నిఖిల్ సీలింగ్‌కు ఉరేసుకుని మృతి చెందినట్లు ఇటు పోలీసులు, అటు కళాశాల యాజమాన్యం తెలిపారు.. శుక్రవారం రాత్రి 3గంటల సమయంలో కళాశాల సిబ్బంది తన కుమారుని మరణ వార్త తెలియజేశారని మృత విద్యార్థి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు..



నిర్మాణంలో ఉన్న కళాశాల భవనంలో విద్యార్థుల గదులు.. లోపలి భాగం..

# ప్రాణం తీసిన ప్యాంట్..! తండ్రితో వాగ్వాదం..! విద్యార్థి ఆత్మహత్య..!



హెచ్ఎండిఏ అనుమతులు నిర్మాణంలో ఉండగానే కళాశాల నిర్వహణ..


కళాశాలలో పనులు చేస్తున్న ఇటాచీ..

## విద్యార్థి మృతి చెందిన తర్వాత ఆసుపత్రికి ఎందుకు..?

అయితే తల్లిదండ్రులకు మృతిచెందిన విషయాన్ని చెప్పిన తరువాతనే, మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించడంలో కళాశాల యాజమాన్యం ఉద్దేశం..? ఆసుపత్రికి తరలించిన తరువాతే సమాచారం ఇచ్చినట్లు పోలీసులు కూడా తెలియ చేస్తున్నారు.. ఉరేసుకున్న ఏ వ్యక్తి అయినా..! ఎక్కువ సేపు ప్రాణాలతో ఉండరని తెలుసు.. అంతేకాకుండా మృతి చెందినట్లు తెలిసిన తర్వాతే బాడీని ఆసుపత్రికి తరలించారని, పోలీసులకు, తల్లిదండ్రులకు కూడా తర్వాతనే సమాచారం అందించారని చెబుతున్నప్పటికీ.. కళాశాల యాజమాన్యం ఏదో దాస్తున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..?

రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులపై కళాశాల యాజమాన్యం మరింత శ్రద్ద వహించి.. విద్యార్థుల మరణాలను అరికట్టేందుకు..! సంబంధిత అధికారులు, కళాశాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.. దుండిగల్ ఆశ్రమం సమీపంలో కొనసాగే ఈ "ఎన్ఎస్ఆర్ ఇంపల్స్" కళాశాలను నిర్మాణంలో ఉన్న భవనంలో నిర్వహించడం ప్రమాదకరం.. హెచ్ఎండిఏ అనుమతులతో నిర్మిస్తున్న ఈ భారీ నిర్మాణంలో 440 మంది విద్యార్థులు ఉన్నట్లు కళాశాల యాజమాన్యం చెబుతున్నదే..! ఓవైపు నిర్మాణ పనులు, మరోవైపు అదే భవనంలో రెసిడెన్షియల్ కళాశాలలో తరగతులు నిర్వహణ అత్యంత ప్రమాదకరం.. దుండిగల్ బ్రాంచి ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాలకు అనుమతులు కూడా లేవని కళాశాల వారు చెప్రడం గమనార్హం.. హెచ్ఎండిఏ, మున్సిపల్, పోలీసులు తక్షణమే స్పందించి నిర్మాణం పూర్తయ్యే వరకు కళాశాల నిర్వహణ నిలిపి వేయకపోతే ప్రమాదాలు తప్పవు తస్మాత్ జాగ్రత్త.


అసంపూర్తి పనులతో ప్రమాదకరంగా దుండిగల్ ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కళాశాల భవనం..

## రూమ్ మేట్స్‌ను విచారించిన.. తల్లిదండ్రులు..

వెంటనే నిఖిల్ తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకుని చూడగా కొడుకు మృతి చెందాడు. తర్వాత నిఖిల్ తల్లిదండ్రులు తమ కొడుకు రూమ్‌మేట్స్, నర్సారెడ్డి, ప్రతీక్ రెడ్డి, నికిలేష్‌ని విచారించగా, తల్లిదండ్రులు తెచ్చిన దుస్తుల వల్ల కొడుకు నిరాశకు గురయ్యాడని తెలిసింది. రూమ్‌మేట్‌లందరూ రాత్రి 11.30 గంటల వరకు అతనితో మాట్లాడి నిద్రపోయారని..! రాత్రి 1 గంట సమయంలో అతని రూమ్‌మేట్‌లో ఒకరు నిద్ర నుండి మేల్కొని నిఖిల్ పైకప్పుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. వెంటనే అతను ఇతర రూమ్‌మేట్స్‌ని నిద్రలేపి..! కళాశాల ఉద్యోగులు అశోక్ మరియు సందీప్‌లకు విషయాన్ని తెలియజేశారు., ఆ తర్వాత వారు అతన్ని కిందకు దించి మల్లా రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు..

- 3 పేజి తరువాయి

ఫేర్‌వెల్ పార్టీకి తండ్రి తనకు నచ్చిన ప్యాంటు కొని ఇవ్వలేదని ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం, ఇటుకపల్లి గ్రామానికి చెందిన పుట్టి వినోద భర్త వెంకటేష్‌ల కుమారుడు నిఖిల్ (16)..హైదరాబాద్ దుండిగల్ గణపతి సచ్చిదా నంద స్వామి ఆశ్రమం సమీ పంలో.. నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో "ఎన్ఎస్ఆర్ ఇంపల్స్" పేరుతో నిర్వహి స్తున్న కళాశాలలో నిఖిల్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతు న్నా డు.. కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యా ర్థుల ఫేర్‌వెల్ పార్టీ ఉండటంతో.. నిఖిల్‌ను చూడటానికి వచ్చిన తన తండ్రి వెంకటేష్‌తో తనకు కొత్తబట్టలు కొని ఇవ్వమని అడిగాడు.. దీంతో ఈనెల 1వ తేదీన కొత్త బట్టలతో పాటు పుస్తకాలు కూడా కొనుగోలు చేసి ఇచ్చివెళ్ళిపోయాడు..

# ధరణి పోర్టల్ పేరును నాలుగు గోడల మధ్య పెట్టలేదు: పల్లా రాజేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**నాడు కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ పేరును నాలుగు గోడల మధ్య పెట్టలేదని... అనేక రివ్యూలు చేసి అందరి సమక్షంలో నిర్ణయించిన పేరే ధరణి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో 'భూమి హక్కులు, సంస్కరణలు' అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ... రెవెన్యూ చట్టాలను మార్చేందుకు నిర్వహించిన పలు సమావేశాల్లో పొంగులేటి కూడా నాటి సీఎం కేసీఆర్‌తో ఉన్నారన్నారు.పొంగులేటికి ఇప్పుడు మంత్రిగా అవకాశం వచ్చిందని, మిగతా మంత్రులు తిట్టినట్లే ఆయన కూడా కేసీఆర్ పట్ల కొన్ని అనరాని మాటలు అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కేసీఆర్ పట్ల పొంగులేటి అభ్యంతరకర వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.ధరణి చట్టం వల్ల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు కలిగాయన్నారు. రైతులకు బయోమెట్రిక్ ద్వారా భూహక్కులు కల్పించామన్నారు. ధరణి ద్వారా తెచ్చిన భూసంస్కరణలు రైతులకు ఎంతో మేలు చేశాయన్నారు. ధరణి పేరు బాగా లేదని చెబుతూ భూమాత లేదా మరో పేరు మార్చుదామని అనుకుంటున్నారని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ధరణి అనే పేరు రాగానే వారికి కేసీఆర్ కనిపిస్తున్నారని, అందుకే మార్చుతున్నారన్నారు.

**మా హయాంలో ఆత్మహత్యలు తగ్గాయి**

బీఆర్ఎస్ హయాంలో రైతు ఆత్మహత్యలు బాగా తగ్గాయని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. దేశంలో, రాష్ట్రాలలో ఆత్మహత్యలకు సంబంధించి నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఉంటుందని, అందులో వివరాలు ఉంటాయని, వాటిని చూసుకోవచ్చునన్నారు. అప్పుడు ఆత్మహత్యలు జరిగాయని పదేపదే అనడం సరికాదన్నారు. 2014లో అధికంగా ఉన్న ఆత్మహత్యలను కేసీఆర్ ప్రభుత్వం తగ్గించిందన్నారు.భూమి ఎవరికి ఎలా ఉందో ఇటీవల ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బుక్‌లో ఉందన్నారు. సీలింగ్ చట్టం ప్రకారం 25 నుంచి 52 ఎకరాల వరకే ఉండాలన్నారు. 25 నుంచి 52 ఎకరాల మధ్య 9,000 మందికి భూములు ఉన్నాయని, అవి చట్టం ప్రకారమే ఉన్నాయని సోషియో ఎకనమిక్ ఔట్ లుక్ బుక్‌లో ఉపముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తెలిపారు.

# వర్షాకాలం.. ఫీవర్ కాలం.. ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరి..

**హైదరాబాద్ పెన్ పవర్:**ముసురు పట్టిందంటే ఆరోగ్యానికి ముప్పు వచ్చినట్టే.. చినుకు పడితే చిన్నపిల్లలకు తుమ్ములే. చలి. గాలి వీచిందంటే ఇంటింటా వైరల్ ఫీవర్లే, ఈ ఫీవర్ ఫియర్ చిన్న పిల్లల తల్లిదండ్రులకు ఈ సీజన్లో తప్పేది కాదు. ఈ సీజన్ ను సేఫ్ గా దాటాలంటే పేరెంట్స్? ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. . .




కొంతమందికి వాతావరణం చల్లగా మారిన రెండో రోజే దగ్గు మొదలవుతుంది. ఈ దగ్గు వారం రోజులు అయినా తగ్గకపోతే చాలా ఆరోగ్య పరంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉంటుంది. వైరస్, బాక్టీరియా వ్యాప్తి చెందడానికి తడి వాతావరణం ఎక్కువ అనుకూలంగా ఉంటుంది. చిన్న పిల్లలు ఉన్న వాళ్లు ఇంటిలో చల్లగాలి రాకుండా జాగ్రత్తపడాలి. వర్షాకాలం దోమలు ఎక్కువగా ఉండే సీజన్ వాటి నుంచి తప్పించుకునేందుకు ఫ్యాన్ ఎక్కువ స్పీడ్ పెడితే.. పిల్లలు దగ్గు, జలుబుతో ఇబ్బంది పడతారు అప్పుడు వాళ్లకు చల్లని వాతావరణం పడదని గుర్తించాలి. ఫ్యాన్? ను తక్కువ స్పీడ్? లోనే పెట్టాలి. పిల్లలకు పొడి దుస్తులు వేయాలి వాతావరణం బాగా చల్లగా ఉన్న రోజుల్లో గది వాతావరణం వెచ్చగా ఉంచేందుకు ప్రయత్నించాలి. వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాళ్లూ చేతులు శుభ్రం చేసుకోవడం అలవాటు చేయాలి. పెద్దవాళ్లు కూడా ఇది పాటించాలి. ఇలా చేస్తూ తరచూ జలుబు, దగ్గుతో బాధపడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. చల్లని వాతాచరణం ఉన్నప్పుడు తీపి పదార్థాలు (బిస్కెట్లు, చాక్లెట్లు) ఇవ్వొద్దు. ఇలా చేస్తే దగ్గు రాదు. ఇలాంటి సమస్యలతో బాధపడే వాళ్లు తొందరగా కోలుకుంటారు.. అయినా కొంతమంది పిల్లలు దగ్గు తీవ్రంగా లేకపోయినా కానీ తినేటప్పుడు ఇబ్బంది పడతారు. అలాంటి వారు ఫుడ్? విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. దగ్గుతో ఇబ్బంది పడే పిల్లలకు మింగడం కూడా ఇబ్బందిగానే ఉంటుంది. వర్షాకాలం సీజన్లో తియ్యగా పుల్లగా ఉన్న ఆహారం. ఇవ్వకూడదు.. వాళ్లు మింగడానికి ఇబ్బంది పడుతున్నారనిపిస్తే సాఫ్ట్ ఉన్న ఫుడ్ ఇవ్వాలి. ఎక్కువగా లిక్విడ్ ఫుడ్ ఇవ్వడానికి ప్రయత్నించాలి. ఇవి బాగానే ఉంటారు. పిల్లలకు, సమస్య పోయేంత వరకు పెద్దవాళ్లకు, పిల్లలకే వేరువేరుగా వంట చేయాలి.కొంతమంది పేరంట్స్? పిల్లలకు జ్వరం వస్తే స్నానం చేయించరు. కాని వేడి నీటితో స్నానం చేయించాలి. జ్వరం వస్తే స్నానం చేయించాలి. కాని ఎక్కువ సేపు స్నానం చేయించకూడదు స్నానం చేయిస్తే పిల్లలు కొంచెం యాక్టివ్ ఉంటారు. మంచిగా నిద్రపోతారు. తొందరగా కోలుకునే అవకాశం ఉంటుంది. జ్వరంతో బాధపడే పిల్లలకు రోజుకు ఒకసారి స్నానం చేయించాలి. .

పిల్లలకు జ్వరం తగ్గిన కొద్ది రోజులకే వాళ్లకు ఇష్టమైన ఏదైనా ఇవ్వొచ్చు. సాధారణ జ్వరం ఉన్నప్పుడు నాన్ వెజ్ ఇవ్వకూడదు. తగ్గిన కొద్ది రోజులకు ఇవొచ్చు. నాన్ వెజ్ పెట్టడం అనేది జ్వరం ఎందుకు వచ్చిందనే విషయంపై ఆధారపడి ఉంటుంది. లివర్ డిసీజ్ ఉన్న వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ వెజ్ ఇవ్వకూడదు. వ్యాధి తీవ్రతను (లివర్ ఫెయిల్యూర్ స్టేజ్)ని బట్టి ఎన్ని రోజులు ఇవ్వకుండా ఉండాలో డాక్టర్లు చెబుతారు. నాన్? వెజ్?ను ఆపడమే కాదు మసాలా కారం కూడా తగ్గించాలి.

జ్వరం వస్తే సాధారణంగాపారాసిటమాల్ టాబ్లెట్ ఇస్తాం. కాని అలా వేసుకున్న రెండు .. మూడు గంటలకు తగ్గి.. మరల ఓ గంట తరువాత జ్వరం వస్తుంది. అలాంటప్పుడు బ్లడ్? టెస్ట్? చేయించాలి. మలేరియా, డెంగ్యూ అని రక్త పరీక్షల్లో తేలితే.. దానికి సంబంధించి ట్రీట్? మెంట్? తీసుకోవాలి. వైద్యుల సలహా మేరకు పారాసిట్? మాల్? తోపాటు యాంటీబయాటిక్స్? వాడాల్సి ఉంటుంది.

# టాప్ 4 బ్రేక్ ఫాస్ట్స్ దక్షిణాదివే.. స్విగ్గీ సర్వే వెల్లడి




**హైదరాబాద్ పెన్ పవర్:**వంటకాల్లో భారతదేశం బెస్ట్ అని మనందరికి తెలుసు.. భారతీయ వంటకాలు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్. వంటకాలపై ఏకంగా పెద్దపెద్ద బుక్కు లే రాశారు మనవాళ్లు. వంటకాల పోటీలు పెట్టినప్పుడు భారతీయ వంటకాలు ప్రపంచంలోనే టాప్ 10 తప్పనిసరిగా ఉంటాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల వంటకాలను తయారు చేస్తుంటారు. అయితే ఏవీ బెటర్, బెస్ట్ అని ప్రశ్న వచ్చినప్పుడు.. సమాధానం కొంచెం కష్టమే.ఫుడ్ డెలివరీ దిగ్గజం Swiggy ..ఇటీవల ఓ సర్వే నిర్వహించింది. Swiggy ఫుడ్ డెలివరీ యాప్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలు ఏమేం ఆర్డర్ చేశారు.. ఏ వంటకాలు ఎక్కు వగా ఆర్డర్ చేశారు.. అత్యధికంగా, ఎక్కువమంది ఆర్డర్ చేసిన ఫుడ్ ఏంటీ.. ఇలా రకరకాల ప్రశ్నలకు ఈ సర్వే ద్వారా దొరికింది.. అవేంటో తెలుసుకుందాం రండి.. దేశంలోని టాప్ వంటకాలపై స్విగ్గి సర్వే నిర్వహించింది. స్విగ్గీ రోజువారీగా డెలివరీ చేస్తున్న వంటకాల్లో 90 శాతం పైగా వెజ్ వంటకాలే ఉన్నాయట.. ఇందులో బ్రేక్ ఫాస్ట్ సంబంధించిన ఆర్డర్లు అత్యధికంగా ఉన్నాయి. దక్షిణ భారత వంటకాలైన మసాలా దోష, వడ, ఇడ్లీ, పొంగల్ ఉన్నాయి. మసాలా దోస భారతీయుల హృదయాలను దోచుకుంది. ఇది కేవలం అల్పాహారం కోసమే కాకుండు లంచ్, డిన్నర్ లో కూడా ఇది ఎక్కువగా ఆర్డర్ చేస్తున్నారని స్విగ్గి సర్వేలు చెబుతున్నాయి.

అంతేకాదు స్విగ్గీ వారానికి 60వేల వెజ్ సలాడ ఆర్డర్లను చూస్తుంది. ఇందులో గ్రీన్ సలాడ్ ఎక్కువగా సెలక్ట్ చేసుకుంటున్నారు. గతేడాది ఆర్డర్లతో పోల్చితే వెజ్ ఆర్డర్లు 146 శాతం పెరిగాయని స్విగ్గి చెపుతోంది. దేశవ్యాప్తంగా అత్యధికంగా ఆర్డర్ చేయబడిన టాప్ 10 వంటకాల్లో ఆరు శాఖాహారం వంటకాలున్నాయి. స్విగ్గీ సర్వే ప్రకారం.. వెజ్జీవ్యాలీ గా పిలువబడే బెంగళూరులో ఎక్కువగా వెజ్ వంటకాలను ఆర్డర్ చేశారు. బెంగళూరు వాసులు ఎక్కువగా ఆర్డర్ చేసిన వంటకాల్లో మసాలా దోస, పనీర్ బిర్యానీ, పనీర్ బటర్ మసాలా ఉన్నాయి. ముంబైలో అయితే దాల్ ఖిచ్డీ, పావ్ భాజీ, పిజ్జా ఎక్కువగా ఆర్డర్ చేశారు. ఇక హైదరాబాద్ లో అయితే మసాలా దోష, ఇడ్లీలు బాగా తిన్నారట హైదరాబాదీలు.

## సిరాజ్, జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్ పెన్ పవర్:టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్, బాక్సర్ నిఖిత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రానికి పేరు తెచ్చిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా క్రీడా రంగానికి చెందిన వివిధ సవరణ బిల్లులను ఆయన శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులకు మద్దతు తెలిపాల్సిందిగా భట్టి విక్రమార్క ప్రతిపక్షాలను కోరారు. ఇక సభ ప్రారంభం కాగానే మంత్రి శ్రీధర్ బాబు సివిల్ కోర్టుల సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును వెంటనే తెలంగాణ శాసనసభ ఆమోదించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ బిల్లుకు తమ పార్టీ మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఆ తర్వాత పలువురు సభ్యులు మాట్లాడిన అనంతరం బిల్లు సభ ఆమోదం పొందినట్టు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

## కర్ణాటక సీఎంకు గవర్నర్ నోటీసులు .. కీలక నిర్ణయాన్ని తీసుకున్న క్యాబినెట్

కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ అధ్యక్షతన క్యాబినెట్ భేటీ
సీఎం సిద్దరామయ్యకు గవర్నర్ నోటీసులపై క్యాబినెట్ అభ్యంతరం
నోటీసులు వెనక్కు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం



హైదరాబాద్ పెన్ పవర్:కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్యకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ నోటీసులు జారీ చేయడాన్ని కర్ణాటక క్యాబినెట్ తప్పుబట్టింది. మైసూర్ నగరాభివృద్ధి ప్రాధికార (ముడా) సంస్థ ఇంటి స్థలాల కేటాయింపు అవినీతి వ్యవహారంలో సీఎం సిద్దరామయ్యకు గవర్నర్ గెహ్లాట్ నోటీసులు జారీ చేయడం కర్ణాటక రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం అయింది. ఈ నేపథ్యంలో సీఎం సిద్దరామయ్య లేకుండానే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అధ్యక్షతన నిన్న విధాన సౌధలో క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ జారీ చేసిన నోటీసులపై క్యాబినెట్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ముడా అవినీతికి సంబంధించి జారీ చేసిన నోటీసులను గవర్నర్ వెనక్కు తీసుకోవాలని క్యాబినెట్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. క్యాబినెట్ భేటీ అనంతరం సహకార శాఖ మంత్రి రాజణ్ణ మీడియాతో మాట్లాడుతూ.. రాజ్ భవన్ నుండి సీఎం సిద్దరామయ్యకు వచ్చిన నోటీసులపై చర్చించామని, దీనిపై న్యాయపోరాటం చేయాలని తీర్మానించడం జరిగిందని చెప్పారు. సీఎంకి నోటీసులు జారీ చేయడం రాజకీయ ప్రేరేపితమని ఆయన ఆరోపించారు. నోటీసులు తిరస్కరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అంశం ఇప్పుడు కన్నడ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది.

# ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులు నిలిపివేసిన ఎయిరిండియా.. కారణం ఇదే!

- ఇవాళ్టి నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు ఇజ్రాయెల్‌కు విమానాలు బంద్
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలే ఇందుకు కారణమన్న ఎయిరిండియా
- పరిస్థితులను సమీక్షించి విమానాల పునరుద్ధరణపై తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడి



హైదరాబాద్ పెన్ పవర్:భారత అతిపెద్ద విమాన యాన సంస్థ ఎయిరిండియా తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్‌కు తాత్కాలికంగా విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. పశ్చిమాసియాలో రోజురోజుకూ ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతుండడమే ఇందుకు కారణమని పేర్కొంది. ఇవాళ్టి నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు టెల్‌అవీవ్ నుంచి భారత్‌కు వచ్చే విమానాలను, ఇక్కడ నుంచి అక్కడకు వెళ్లే విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు సంస్థ స్పష్టం చేసింది. అలాగే, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి సర్వీసుల పునరుద్ధరణపై తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చింది. కాగా, ఆగస్టు 8వ తేదీ వరకు ఢిల్లీ-టెల్ అవీవ్ మధ్య ప్రయాణాల కోసం ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు టికెట్ల రద్దు, రీషెడ్యూలింగ్ పై ఒకసారి ఛార్జీల మినహాయింపు ఇస్తామని పేర్కొంది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# పాక్ జర్నలిస్ట్‌కు హర్భజన్ అదిరిపోయే కౌంటర్



హైదరాబాద్ పెన్ పవర్:తన బౌలింగ్‌లో షాహిద్ అఫ్రిది సిక్స్, ఫోర్ కొట్టిన వీడియోను షేర్ చేసిన చేసిన పాక్ జర్నలిస్ట్ ఫరీద్‌ఖాన్‌కు టీమిండియా మాజీ బౌలర్ హర్భజన్ సింగ్ 'ఎఫ్' అంటూ ఘాటుగా కౌంటర్ ఇచ్చాడు. 'ఎఫ్' అంటే ఏదేదో ఊహించుకోవద్దంటూ భజ్జీ చేసిన ఎక్స్ వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. వచ్చే ఏడాది పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న చాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్ వెళ్లేందుకు భారత్ నిరాకరించింది. ఆటగాళ్ల భద్రతకు ప్రాధాన్యమిచ్చే బీసీసీఐ భారత జట్టును పాక్ పంపేది లేదని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ జర్నలిస్ట్ ఫరీద్‌ఖాన్.. భారత జట్టు తమ దేశం వచ్చి ఆడాలని, తాము భద్రత కల్పిస్తామని అన్నాడు. ఈ సందర్భంగా హర్భజన్ సింగ్ బౌలింగ్‌లో పాక్ మాజీ బ్యాటర్ షాహిద్ అఫ్రిది సిక్స్, ఫోర్ కొట్టిన వీడియోను షేర్ చేస్తూ.. "ఇందుకేనా మీరు పాకిస్థాన్ రావడానికి ఇష్టపడడం లేదు. దీనికి భద్రతా కారణాలను సాకుగా చూపిస్తున్నారా?" అని రాసుకొచ్చాడు.

దీనికి భజ్జీ కౌంటర్ ఇస్తూ.. పాకిస్థాన్‌కు భారత జట్టును పంపకూడదంటూ బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదేనని పేర్కొన్నాడు. గతంలో ఏం జరిగిందో ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని సూచించాడు. భారత జట్టు పాకిస్థాన్ రాకపోవడానికి కారణం అది కాదని, క్రికెట్‌లో గెలుపోటములు చాలా సహజమైన విషయమని పేర్కొన్నాడు. అయితే సరైన కారణం ఇదేనంటూ.. "నేను ఇక్కడ ఒక ఫొటోను షేర్ చేశా (క్రికెటర్లపై ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్న ఫొటో). దీనిని గుర్తు పట్టారా ఎఫ్.. అయ్యో.. ఎఫ్ అంటే మరేదో అనుకునేరు.. అది మీ పేరు (ఫరీద్‌ఖాన్). అంతే, మరోలా అనుకోవద్దు. నేనేం చెప్పాలనుకున్నానో మీకు ఇప్పటికే అర్థమై ఉంటుందని అనుకుంటున్నా" అంటూ దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చాడు.

# రాష్ట్రంలో మొదటివిడుత 10 వేల కాటమయ్య సేఫ్టీ కిట్ల పంపిణీ : మంత్రి పొన్నం



హైదరాబాద్ పెన్ పవర్: ఈదులు, తాళ్లు ఎక్కి కల్లు గీసేందుకు గౌడన్నలకు కాటమయ్య సేఫ్టీ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్? రెడ్డి ఇటీవల ప్రారంభించారు. ఈ క్రమంలో సేఫ్టీ కిట్లను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ నెల 5వ తేదీ నుంచి రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 100 సేఫ్టీ కిట్ల చొప్పున మొదటి విడుతలో మొత్తంగా 10 వేల కిట్లను అందించనున్నట్లుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్? తెలిపారు. కాటమయ్య సేఫ్టీ కిట్ల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్?లో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన్నట్లుగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో కల్లు వృత్తిపై ఆధారపడ్డ ప్రతి గౌడన్నకు సేఫ్టీ కిట్టును అందిస్తామన్నారు.

# రమణదీక్షితుల కేసులో ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**టీటీడీ గౌరవ ప్రధాన అర్చక పదవి నుంచి రమణ దీక్షితులను తప్పించిన జగన్ ప్రభుత్వం**

**నోటీసులు ఇవ్వకుండా తొలగించారంటూ హైకోర్టును ఆశ్రయించిన రమణ దీక్షితులు**

**దేవాదాయ ముఖ్య కార్యదర్శి, టీటీడీకి కోర్టు నోటీసులు**

**తదుపరి విచారణ 4 వారాల వాయిదా**





**హైదరాబాద్ పెన్ పవర్:**ముందస్తు నోటీసులు ఇవ్వకుండా గత ప్రభుత్వం తనను టీటీడీ గౌరవ ప్రధాన అర్చకుడి బాధ్యతల నుంచి తప్పించిందని, తిరిగి ఆ బాధ్యతలు అప్పగించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ రమణదీక్షితులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. ఈ విషయంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలంటూ దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోకు కోర్టు నోటీసులు జారీచేస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

**అసలేం జరిగిందంటే?**

టీటీడీలో వంశపారంపర్యంగా అర్చకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పదవీ విరమణ వర్తింపజేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రమణ దీక్షితులతో పాటు మరి కొందరు అర్చకులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు వారికి అనుకూలంగా తీర్పుని చ్చింది. అయితే, వయోభారంతో స్వామివారి కైంకర్య సేవలు సక్రమంగా నిర్వర్తించలేరన్న కారణంతో రమణ దీక్షితులను టీటీడీ విధుల్లోకి తీసుకోలేదు. అయితే, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రమణ దీక్షితులను ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడిగా నియమించింది.

**టీటీడీ నోటీసులు**

టీటీడీలో గౌరవ ప్రధాన అర్చకుడిగా తిరిగి నియమితులైన రమణ దీక్షితులు టీటీడీ పాలకమండలి, అధికారులు, సీనియర్, జూనియర్ పీఠాధిపతులపైనా, నాటి సీఎం జగన్ పైనా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియో కాస్తా వైరల్ కావడంతో టీటీడీ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మార్చిలో రమణదీక్షితులను తొలగిస్తూ టీటీడీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. టీటీడీ ఈవో సహజ న్యాయసూత్రాలకు విరుద్దంగా వ్యవహరించారని, ఈవో ఉత్తర్వులను రద్దు చేసి తిరిగి గౌరవ ప్రధాన అర్చకుడి బాధ్యతలు అప్పగించాలని కోరారు. ఈ పిటిషన్‌పై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం ఏపీ ప్రభుత్వం, టీటీడీకి నోటీసులు జారీచేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను 4 వారాలు వాయిదా వేసింది.

# శ్రీశైల మల్లన్న ఆలయంలో అపచారం.. మద్యం తాగి వచ్చిన ఉద్యోగి.. భక్తుల దేహశుద్ధి

**మద్యం తాగి విధులకు హాజరైన ఉద్యోగి**

**పట్టుకుని చితకబాది నిరసన తెలిపిన భక్తులు**

**ఈ ఉదయం ఆలయ ఈవోకు ఫిర్యాదు**



**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి కొలువైన శ్రీశైలంలో అపచారం జరిగింది. ఓ ఉద్యోగి మద్యం తాగి విధులకు హాజరు కావడంతో భక్తులు ఆగ్రహానికి గురయ్యారు. ఆయనను పట్టుకుని చితకబాదారు. గతరాత్రి 9 గంటల సమయంలో క్యూ కంపార్ట్‌మెంట్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఉద్యోగికి దేహశుద్ధి చేసిన అనంతరం భక్తులు ఆలయ క్యూ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనపై సమాచారం అందుకున్న సహాయ కార్య నిర్వాహక అధికారి జి.స్వాములు అక్కడికి చేరుకుని భక్తులకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. ఆయనపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది మద్యం తాగి విధులకు వస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆలయ పవిత్రతను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనపై ఈ ఉదయం ఈవో పెద్దిరాజుకు భక్తులు ఫిర్యాదు చేశారు.

# పారిస్ ఒలింపిక్స్: మూడో పతకానికి చేరువలో మను భాకర్

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత యువ మహిళా షూటర్ మను భాకర్ పారిస్ ఒలింపిక్స్ లో సత్తా చాటుతోంది. ఇప్పటికే రెండు కాంస్య పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన ఈ హర్యానా అమ్మాయి తాజాగా మూడో పతకంపై కన్నేసింది. పారిస్ ఒలింపిక్స్ లో ఇవాళ మహిళల 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ అంశంలో మను భాకర్ ఫైనల్ చేరింది. 22 ఏళ్ల మను భాకర్ ఇవాళ జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్ లో మెరుగైన ప్రతిభ కనబర్చి మూడో స్థానంలో నిలిచింది. తద్వారా ఫైనల్ రౌండ్ కు అర్హత సాధించింది. మను భాకర్ ఇప్పటికే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్లలో కాంస్య పతకాలు సాధించింది. ఇప్పుడు మూడో పతకం కూడా సాధిస్తే ఆమె పేరు భారత ఒలింపిక్ చరిత్రలో చరిత్రలో నిలిచిపోనుంది.



# హైదరాబాద్‌లో రాబరీ గ్యాంగ్ హల్ చల్.. చేజ్‌చేసి పట్టుకున్న స్థానికులు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో రాబరీ గ్యాంగ్ హల్ చల్? చేశారు. కార్లను దొంగతనం చేస్తూ.. రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్? చేస్తూ బీభత్సం సృష్టించారు. ఈ ఘటన వనస్థలిపురం పరిధిలోని ఇంజాపూర్ సాగర్ హైవేపై చోటుచేసుకుంది. గుర్రంగూడ నుంచి ఇంజాపూర్ వైపు ఓ వ్యక్తి కారులో వెళ్తున్నాడు. ఈ క్రమంలో అక్కడే కాపు కాసిన ఓ రాబరీ గ్యాంగ్ ఆ వ్యక్తిని అడ్డుకుని దాడి చేసి కారుతో అక్కడి నుంచి ఉడాయించారు.

కాసేపటి తరువాత అదే రహదారిపై ర్యాష్ డ్రైవింగ్ చూస్తూ రోడ్డు వెంట వెళ్తున్న వారిని ఢీకొట్టుకుంటూ పారిపోయేందుకు యత్నించారు. గమనించిన స్థానికులు ఓ అంబులెన్స్ లో వెళ్లి చేజ్ చేసి కారుతో పాటు రాబరీ గ్యాంగ్ లో ఇద్దరిని పట్టుకున్నారు. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసుకుని మిగతా నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

# 40వేలు లంచం తీసుకుంటూ

## ఏసీబీకి పట్టుబడిన ఎస్ఐ



**హైదరాబాద్ పెన్ పవర్:**లంచం.. లంచం.. లంచం.. పుట్టిన పిల్లాడికి బర్త్ సర్టిఫికెట్ మంజూరు చేయాలన్నా లంచం. 60 ఏళ్లు నిండిన వృద్ధులకు పెన్షన్ మంజూరు చేయాలన్నా లంచం. రోజులు మారినా ప్రభుత్వ ఉద్యోగుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. పదే పదే ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులకు పట్టుబడుతున్నా తమ వైఖరిని మార్చుకోవడం లేదు. వచ్చే జీతం చాలదన్నట్లు, ప్రజల రక్తాన్ని పీలుస్తూ రాబోవు తరతరాలకు ఆస్తులు పోగేస్తున్నారు. తీరా పాపం పండిన రోజు ఏసీబీకి చిక్కి నలుగురిలో నవ్వులు పాలవుతున్నారు. శుక్రవారం(ఆగస్టు 02) మరో లంచగొండి పోలీస్ ఉద్యోగి ఏసీబీకి అధికారులకు పట్టుబడ్డాడు. ఒక కేసులో ముగ్గురు నిందితులకు స్టేషన్ బెయిల్ మంజూరు చేసేందుకు 40 వేలు లంచం తీసుకుంటూ వరంగల్ కమీషనరేట్ పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ(ఎస్‌ఎచ్‌ఒ)- జి. వెంకన్న ఏసీబీ అధికారులకు చిక్కాడు. అతను తన డ్రైవర్ పి. సదానందం (ఏఆర్ కానిస్టేబుల్) ద్వారా నలభై వేల రూపాయలు లంచం తీసుకుంటుండగాఅనిశా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# శ్రావణమాసం... వరలక్ష్మీ వ్రతం ఎప్పుడొచ్చింది.. ఏ రోజు ఏపూజ చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆషాఢమాసం ... అమావాస్య.. ఆగస్టు4.. అంటే ఆరోజుతో ఆషాఢం అయిపోతోంది. ఆగస్టు 5 సోమవారం నుంచి శ్రావణం సందడి మొదలుకాబోతంది. ఈ ఏడాది (2024)లో వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు చేసుకోవాలి..శ్రావణ మంగళవారాలు ఎన్ని వారాలొచ్చాయో తెలుసుకుందాం . . .

చాంద్రమానాన్ని అనుసరించి శ్రావణ మాసం ఐదో నెల. ... అత్యంత పవిత్రమైనది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రవణం నక్షత్రంలో సంచరించడం వల్ల శ్రావణం అనే పేరొచ్చింది. శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతిపాత్రమైన శ్రావణమాసం పూజలు, నోములు, వ్రతాలు, ఉపవాసాలతో శ్రావణం నెల మొత్తం భక్తితో నిండిపోతుంది. ఆషాఢంలో మొదలయ్యే శక్తి పూజకు కొనసాగింపుగా... శ్రావణంలో మరో రూపంలో అమ్మను ఆరాధిస్తారు. అంతేకాదు కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుడి జన్మ నక్షత్రం శ్రవణం..అందుకే ఈ మాసం అత్యంత విశిష్టమైనది అని భావిస్తారు. ఈ నెలలో చేసే చిన్న కార్యం అయినా అనంతమైన ఫలితాన్నిస్తుందంటారు పెద్దలు.



**శ్రావణ సోమవారాలు**

దక్షిణాయనంలో అత్యంత ఫలప్రదమైన నెలల్లో శ్రావణం ఒకటి. శివ, కేశవుల బేధం లేకుండా పూజించే మాసం ఇది. ఈ నెలలో సోమవారాలు పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైమనవి. సాధారణంగా శివయ్యకు సోమవారాలు ప్రత్యేకం...కార్తీకమాసం, శ్రావణం సోమవారాలు మరింత ప్రత్యేకం. ఈనెలలో సోమవారం రోజు రుద్రాభిషేకం, బిల్వార్చన చేస్తే అత్యంత శుభప్రదం అంటారు పండితులు. ఈ మాసంలో వచ్చే సోమవారాలలో పార్వతి దేవికి కుంకుమ పూజ చేస్తే ఐదోతనం కలకాలం నిలుస్తుందని విశ్వసిస్తారు.

**శ్రావణ మంగళవారాలు**

శ్రావణ మంగళవారాలు వివాహితులకు అత్యంత ప్రత్యేకం. కొత్తగా పెళ్లైన అమ్మాయిలు ఈ నెలలో మంగళగౌరీ వ్రతం చేసుకుంటే దాంపత్యంలో సుఖసంతోషాలుంటాయని...తామెప్పుడు సుమంగళిగా ఉంటామని విశ్వసిస్తారు. భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించి శ్రావణమాసంలో వచ్చే మంగళవారాల రోజుల్లో ముత్తైదువులకు తాంబూలం సమర్పిస్తారు. శ్రీ కృష్ణుడు ద్రౌపదికి... నారదుడు... సావిత్రీదేవికి ఉపదేశించిన వ్రతం ఇది. కొన్ని ప్రాంతాల్లో పెళ్లికాని పిల్లలు కూడా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.

**శ్రావణ శుక్రవారం**

శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీవ్రతం ఆచరిస్తారు. శ్రావణశుక్రవారం రోజు సిరుల తల్లిని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, భోగభాగ్యాలు కలుగుతాయని, సుమంగళి యోగం కలుగుతుందని నమ్మకం. డబ్బు, భూమి, విజ్ఞానం, ప్రేమ, కీర్తి, సంతోషం, శాంతి, బలం...వీటిని అష్ట శక్తులని అష్టలక్ష్మలుగా పూజిస్తారు. ఈ శక్తులన్నీ సక్రమంగా ఉన్నప్పుడే ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగుతాయి. శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన శుక్రవారం పూజిస్తే..ఇవన్నీ చేకూరుతాయని శ్రీసూక్తంలో ఉంది. అష్టలక్ష్మలలో ప్రత్యేకమైన వరలక్ష్మీదేవిని శ్రావణ శుక్రవారం రోజు ఆరాధిస్తారు..ప్రాంతాలను బట్టి ఆరాధించే పద్ధతులు మారినా...సకల శుభకరం వరలక్ష్మీ వ్రతం.

**శ్రావణ శనివారం**

శ్రీనివాసుడి జన్మ నక్షత్రం శ్రవణం కావడంతో...ఈ నెలలో వచ్చే శనివారాలు శ్రీ వేంకటేశ్వరుడికి మరింత ప్రీతిపాత్రం. ఈ రోజుల్లో వేంకటేశ్వరుడి ఆరాధన ఎంతో పుణ్యప్రదం. మీ ఇంటి ఇలవేల్పుని పూజించడం సర్వశుభాలను చేకూరుస్తుంది. శ్రావణ శనివారాలలో ఉపవాసం ఉండి శ్రీవేంకటేశ్వరస్వామి ఆరాధన, దేవాలయ ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

# చపాతీలు మిగిలిపోయాయా.. అయితే ఇలా చేయండి..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇంట్లో నలుగురు ఉన్నప్పుడు... ఎక్కడ సరిపోవేమోనని చాలా చపాతీలు చేస్తారు. కానీ సరిగ్గా తినకపోవడం వల్ల కొన్ని తెల్లారికి మిగులుతాయి. అప్పుడు వాటిని కేవలం పడేయడం ఇష్టం లేక తింటారు చాలామంది. కానీ ఆ మిగిలిన చపాతీలతో చాలా వెరైటీలు చేసుకోవచ్చు. అవునా! అని ఆశ్చర్యపోతున్నారా? ఇంట్లో ఎప్పుడు చపాతీలు ఎలాంటి వంటకాలు తయారు చేసుకోవచ్చో తెలుసుకుందాం. . .



**చపాతి నూడుల్స్ తయారీకి కావాల్సినవి**

చపాతీలు ...ఐదు
వెల్లుల్లి తరుగు – ...ఒక టీ స్పూన్
పచ్చిమిర్చి తరుగు –... ఒక టీస్పూన్
ఉల్లిగడ్డ తరుగు... పావు కప్పు
ఉల్లికాడ తరుగు – ...నాలుగు టేబుల్ స్పూన్లు
క్యారెట్ తురుము ...– పావు కప్పు
క్యాబేజీ తరుగు... – పావు కప్పు
క్యాప్సికమ్ తరుగు.. – రెండు టేబుల్ స్పూన్లు
టొమాటో సాస్ –...రెండు టేబుల్ స్పూన్లు
కొత్తిమీర తరుగు – ...ఒక టేబుల్ స్పూన్
వెనిగర్... – ఒక టేబుల్ స్పూన్
సోయా సాస్–... ఒక టేబుల్ స్పూన్
ఉప్పు... – తగినంత

**తయారీ విధానం:** చపాతీలను నూడుల్స్ లా సన్నగా కట్? చేయాలి. స్టవ్?పై పాన్? పెట్టి నూనె వేడి చేయాలి. అందులో వెల్లుల్లి, పచ్చిమిర్చి తరుగు వేగించాలి. తర్వాత ఉల్లిగడ్డ. ఉల్లికాడ తరుగు వేసి కలపాలి. ఆపైన క్యారెట్ తురుము, క్యాబేజీ, క్యాప్సికమ్ తరుగు వేయాలి. వేసిన కూరగాయలన్నీ మగ్గాక టొమాటో సాస్, వెనిగర్, సోయా సాస్, ఉప్పు వేసి కలపాలి. తర్వాత చపాతీ నూడుల్స్, కొత్తిమీద తరుగు వేయాలి. రెండు నిమిషాలయ్యాక స్టవ్? ఆపేసి సర్వ్? చేయాలి.

**చపాతి చిప్స్ తయారీకి కావలసినవి**

**చపాతీలు... – మూడు**
**నూనె –... తగినంత**
**చాట్ మసాలా...– అర టేబుల్ స్పూన్?**

**తయారీ విధానం:** ముందురోజు మిగిలిన చపాతీలను వచ్చిన ఆకారంలో బిళ్లలుగా కట్ చేయాలి. వాటిని నూనెలో దీప్ ఫ్రై చేయాలి. తర్వాత వాటిని ఒక వెడల్పాటి ప్లేట్ లో పరిచి చాట్? మసాలా చల్లాలి. ఇలా కరకరలాడే చపాతీ చిప్స్?ను ఏదైనా చట్నీ సాస్? తో నంజుకుంటే అద్భుతంగా ఉంటాయి. లేదంటే చపాతీ ముక్క లకు నూనె రాసి ఒవెన్లోనూ బ్రెడ్? చేసుకోవచ్చు.

**చపాతి లడ్డు తయారీకి కావాల్సినవి**

ముందు రోజు మిగిలిన చపాతీలు ...నాలుగు(పెద్దవి)
బెల్లం తురుము...– అర కప్పు
సోంపు –....ఒక టీస్పూన్
ఇలాచీ పొడి... – అర టీ స్పూన్
నెయ్యి.... – మూడు టేబుల్ స్పూన్స్?
డ్రై ఫ్రూట్స్ ..కిస్? మిస్?, బాదం, జీడిపప్పు తరుగు – ఒక టేబుల్ స్పూన్ (కావాలంటే)

**తయారీ విధానం :** చపాతీలను ముక్కలుగా తుంచి మిక్సీలో గ్రైండ్ చేయాలి. ఆ పొడిని గిన్నెలో వేసి పక్కన పెట్టాలి. తర్వాత స్టవ్? పై పాన్ పెట్టి నెయ్యి వేడి చేయాలి. ఇందులో బెల్లం తురుము వేసి పాకం పట్టాలి. తీగ పాకం కాకముందే ఇలాచి పొడి, వేగించిన డ్రై ఫ్రూట్స్ తరుగు, చపాతీలను పొడి చేసి కలపాలి. చిన్న మంటపై రెండు నిమిషాలు కలుపుతూ ఉండాలి. మిశ్రమం గట్టి పడ్డాక స్టవ్? ఆపేసి చల్లార్చాలి. తర్వాత చేతికి నెయ్యి రాసుకొని గుండ్రంగా ముద్దలు కట్టాలి. ఇలా చేస్తే పిల్లలే కాదు... పెద్దలు కూడా ఇష్టంగా ఉంటారు

**చపాతి కట్లెట్ తయారీకి కావాల్సినవి**

చపాతీలు... నాలుగు
ఉడికించి మెదిపిన ఆలుగడ్డ...–రెండు కప్పులు
పచ్చిమిర్చి తరుగు – ...రెండు టీస్పూన్లు
క్యారెట్ తురుము ...– ఒక కప్పు
ఉడికించిన స్వీట్ కార్న్... – అర కప్పు (కావాలంటే)
ఉల్లిగడ్డ తరుగు..ఒక కప్పు
కారం – ...ఒక టీ స్పూన్
ఉప్పు – ...తగినంత
ఆమ్ చూర్ పొడి... – అర టేబుల్ స్పూన్
మిరియాల పొడి....– అర టేబుల్ స్పూన్
నిమ్మరసం.... – ఒక టేబుల్ స్పూన్
ఎండిన బ్రెడ్ పొడి– ...ఒక కప్పు
కార్న్ ఫ్లోర్.... – ఒక టేబుల్ స్పూన్

**తయారీ విధానం:** రాత్రి మిగిలిన చపాతీలను మిక్సీలో గ్రైండ్ చేయాలి. తర్వాత స్టవ్?పై పాన్? పెట్టి నూనె వేడి చేయాలి. అందులో ఉల్లిగడ్డ తరుగు... పచ్చిమిర్చి తరుగు.... క్యారెట్ తురుము చేసి నిమిషంపాటు వేగించాలి. తర్వాత స్వీటీ కార్న్ గింజలు, ఆలుగడ్డ వేసి అర నిమిషం మగ్గించాలి. ఆపైన మిరియాల పొడి, ఆమ్ మార్ పొడి, కారం వేసి కలపాలి తర్వాత పెద్దగిన్నెలో చపాతీల పొడి, ఆలుగడ్డ మిశ్రమం.... నిమ్మరసం.... ఉప్పు... పోపు వేసి కలపాలి. ఆ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా చేతుల్లోకి తీసుకుని, కట్ లెట్ ఆకారంలో వత్తాలి. ఇంకోవైపు కార్న్ ఫ్లోర్? లో సరిపడా నీళ్లు పోసి కొంత జారుగా కలపాలి. కట్ లెట్లను పిండిలో ముంచి, ఎండిన బ్రెడ్ పొడిలో దొర్లించి నూనెలో డీప్? ఫ్రై చేయాలి.. వేడివేడిగా ఉన్నప్పుడే వీటిని ఏదైనా చట్నీ లేదా పెరుగుతో సర్వ్? చేసుకోవాలి